# వేగుచుక్క

VC NEWS

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 09 జూన్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 320

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD






2లో

# సామాజిక సమానత్వం

**రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం అమలుకు అగ్రప్రాధాన్యం ఇచ్చింది. సుదీర్ఘకాలం తర్వాత పూర్తిగా ఎస్సీ, బీసీలతో మంత్రివర్గ విస్తరణ పూర్తిచేసింది.**

**బడుగు వర్గాల నాయకులకు మంత్రి పదవులు**

**తొలిసారి ఎమ్మెల్యేలైనా.. వారికే ప్రాధాన్యం**

**మంత్రివర్గంలో 57 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీలే**

**సుదర్శన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌లకు బుజ్జగింపు**

హైదరాబాద్: రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం అమలుకు అగ్రప్రాధాన్యం ఇచ్చింది. సుదీర్ఘకాలం తర్వాత పూర్తిగా ఎస్సీ, బీసీలతో మంత్రివర్గ విస్తరణ పూర్తిచేసింది. సీఎం కాకుండా.. కొత్తగా చేరిన ముగ్గురితో కలిపి మొత్తం 14 మంది మంత్రులలో 57 శాతం(8 మంది) ఎస్సీ, ఎస్టీ, బీసీలే ఉన్నారు. సగానికి పైగా బడుగు వర్గాల మంత్రులుండటం ద్వారా పాలనలో కాంగ్రెస్ కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని పార్టీ సీనియర్ నేతలు తెలిపారు. మొత్తం 14 మందిలో ఓసీలు ఆరుగురు, ఎస్సీలు 4, బీసీలు ముగ్గురు, ఎస్టీ ఒకరు ఉన్నారు. కొత్తగా ప్రమాణం చేసిన వారిలో ఇద్దరు ఎస్సీలు. అడ్లూరి లక్ష్మణ్.. మాదిగ, గడ్డం వివేక్.. మాల సామాజికవర్గానికి చెందిన వారుకాగా వాకిటి శ్రీహరి బీసీల్లో అత్యధిక జనాభా గల ముదిరాజ్ వర్గీయుడు.

ప్రమాణస్వీకారం చేస్తున్న అడ్లూరి లక్ష్మణ్, వివేక్

కులసర్వేను ఆధారం చేసుకుని..

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల జనాభానే రాష్ట్రంలో అత్యధికశాతం ఉన్నట్లు కులసర్వేలో అధికారికంగా నిర్ధారణ కావడంతో పదవుల్లో వారికే అధిక ప్రాధాన్యమివ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించింది. దేశంలో తొలిసారిగా తెలంగాణలోనే కులసర్వే పక్కాగా పూర్తిచేయడంతోపాటు, ఎస్సీ వర్గీకరణ అమలుకు కూడా శ్రీకారం చుట్టినందున ఆచరణలోనూ చూపాలని పార్టీ పెద్దలు సూచించినట్లు తెలుస్తోంది. దీనివల్లే తొలి నుంచీ మంత్రి పదవులు దక్కుతాయని ప్రచారంలో ఉన్నవారికి కాకుండా బడుగు వర్గాలకు విస్తరణలో చోటు కల్పించింది. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని,

- మిగతా 2వ పేజీలో

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూత

# ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి

**జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా భారాస అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ (62) కన్నుమూశారు. మూడు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.45 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు.**

**మూడు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన భారాస నేత**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ మంత్రి లోకేశ్ నివాళి**



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా భారాస అధ్యక్షుడు మాగంటి గోపీనాథ్ (62) కన్నుమూశారు. మూడు రోజులుగా వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.45 గంటలకు తుదిశ్వాస విడిచినట్లు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ప్రకటించారు. కొన్నాళ్లుగా ఆయన మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్నారు. 3 నెలల క్రితం సైతం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి కోలుకున్నారు. గురువారం తీవ్ర గుండెపోటు రావడంతో ఏఐజీలో చేర్పించగా చికిత్స పొందుతూ కన్నుమూశారు. దీంతో భార్య సునీత, కుమారుడు వాత్సల్యనాథ్, కుమార్తెలు అక్షరనగ, దిశిర, కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈ సమాచారం తెలియగానే భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. నల్గొండ, ఖమ్మం జిల్లాల పర్యటనను రద్దు చేసుకుని ఆసుపత్రికి చేరుకున్నారు. కేటీఆర్, ఆయన సతీమణి శైలిమ, తనయుడు హిమాన్షు, మాజీ మంత్రి హరీశ్‌రావులు గోపీనాథ్ కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## నేడు సిట్ ముందుకు

# ప్రభాకర్‌రావు!



**హైదరాబాద్‌కు చేరుకున్న ఎస్ఐబీ మాజీ చీఫ్**

**అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు**

**విచారణకు ప్రశ్నావళి సిద్ధం చేసుకున్న అధికారులు**

హైదరాబాద్: రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) కేంద్రంగా జరిగిన అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఆ విభాగం మాజీ చీఫ్ టి.ప్రభాకర్‌రావు సోమవారం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఎదుట విచారణకు హాజరయ్యే అవకాశం ఉంది. సుదీర్ఘకాలం అమెరికాలో తలదాచుకున్న ఆయనపై ఎల్‌ఓసీ, రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయించిన పోలీసులు ఆయన పాస్‌పోర్టునూ రద్దు చేయించారు. గత నెల్లో సుప్రీంకోర్టు స్వల్ప ఊరట ఇవ్వడంతో ప్రభాకర్‌రావు భారత్‌కు వచ్చేందుకు మార్గం సుగమమైంది. దీంతో ఆయన అమెరికాలోని భారత ఎంబసీకి పాస్‌పోర్టు కోసం దరఖాస్తు చేసుకుని, గత శుక్రవారం ఎమర్జెన్సీ సర్టిఫికెట్ పొందారు. దీని ఆధారంగా ఆయన ఆదివారం హైదరాబాద్‌కు తిరిగి వచ్చారు. నిర్ణీత గడువులోగా సిట్ ఎదుట వి చారణకు హాజరుకావాల్సి ఉండటంతో సోమ వారం జూబ్లీహిల్స్‌లోని సిట్ కార్యాల యానికి రానున్నారని సమాచారం. అక్కడే అధికారుల ఎదుట విచారణకు హాజరవుతారు.

అన్ని నివేదికలు క్రోడీకరించి...

ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదైన తర్వాత పోలీసులు నలుగురు నిందితులు పి.రాధాకిషన్‌రావు, ఎన్.భుజంగరావు, ఎం.తిరుపతన్న, డి.ప్రణీత్‌రావులను అరెస్టు చేశారు. మరో నిందితుడు శ్రవణ్‌కుమార్‌రావుకు సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ ఐదుగురితోపాటు పదుల సంఖ్యలో సాక్షుల్ని విచారించి వాంగ్మూలాలు నమోదు చేశారు. టెలికం సర్వీసు ప్రొవైడర్లతోపాటు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ నుంచి అనేక నివేదికలు పొందారు.

వీటన్నింటినీ క్రోడీకరించిన పోలీసులు ప్రభాకర్‌రావును ప్రశ్నించడానికి ప్రశ్నావళి సిద్ధం చేశారు. వీటి ఆధారంగా ఆయన్ను సుదీర్ఘంగా విచారించాల్సి ఉందని, అవసరమైతే ఆయన రెండు మూడుసార్లు విచారణకు హాజరుకావాల్సి ఉంటుందని అధికారులు చెప్తున్నారు. అరెస్ట్ నుంచి ఊరట ఇస్తూ పోలీసుల విచారణకు పూర్తిగా సహకరించాలని సుప్రీంకోర్టు ఆయనకు షరతు విధించింది.



# మేడిగడ్డ బ్యారేజీలో గల్లంతైన ఆరుగురి మృతదేహాలు లభ్యం

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి వద్ద మేడిగడ్డ బ్యారేజీలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతైన ఆరుగురు యువకుల మృతదేహాలు ఆదివారం వెలికితీశారు.**

మహదేవపూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి వద్ద మేడిగడ్డ బ్యారేజీలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు గల్లంతైన ఆరుగురు యువకుల మృతదేహాలు ఆదివారం వెలికితీశారు. అంబట్‌పల్లికి చెందిన పట్టి మధుసూదన్, పట్టి శివమనోజ్, కర్ణాల సాగర్, తొగరి రక్షిత్, మహాముత్తారం మండలం కొర్లకుంటకు చెందిన బొల్లెడ్ల రాంచరణ్, స్తంభంపల్లికి చెందిన పసుల రాహుల్ మృతదేహాలను మహదేవపూర్ ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించి శవపరీక్ష నిర్వహించారు. సింగరేణి, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక రెస్క్యూ బృందాలు ఆదివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. 5.45 గంటల ప్రాంతంలో తొగరి రక్షిత్ మృతదేహం దొరికింది. మధ్యాహ్నం 12 గంటల్లోపు ఆరుగురి మృతదేహాలు లభ్యమయ్యాయి. వీరిలో ముగ్గురి మృతదేహాలను జాలర్లు వలవేసి బయటకు తీశారు. 50వ బెటాలియన్‌కు చెందిన ఎస్డీఆర్ఎఫ్ డీఎస్పీ వేణుగోపాల్ నేతృత్వంలో గాలింపు చర్యలు సాగాయి. జిల్లా అదనపు ఎస్పీ నరేశ్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ పర్యవేక్షించారు. పట్టి మధుసూదన్, శివమనోజ్‌ల తండ్రి పట్టి వెంకటస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మహదేవపూర్ ఎస్సై కె.పవన్‌కుమార్ వెల్లడించారు.

# 11 ఏళ్ల పాలనలో

## మహిళాభివృద్ధికే పెద్దపీట



తన నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో మహిళాభివృద్ధికే పెద్దపీట వేసిందని ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "సైన్స్, విద్య, క్రీడలు, అంకురార్పణ, సైనిక- తదితర అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తూ..

దిల్లీ: తన నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో మహిళాభివృద్ధికే పెద్దపీట వేసిందని ప్రధాని నరేంద్ర మోదీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. "సైన్స్, విద్య, క్రీడలు, అంకురార్పణ, సైనిక- తదితర అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తూ..మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు" అని మోదీ కొనియాడారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ఉజ్వల యోజన, ముద్రా రుణాలు, పీఎం ఆవాస్ యోజన, బేటీ బచావో - బేటీ పడావో వంటి ఎన్నో సంక్షేమ పథకాలను భాజపా ప్రవేశపెట్టిందన్నారు. వరుసగా మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదైన సందర్భంగా ఈ మేరకు ఆయన స్పందించారు.

# నేడు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీశ్‌రావు



హైదరాబాద్: కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట నీటిపారుదలశాఖ మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సోమవారం హాజరు కానున్నారు. హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో ఉన్న కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ ముందుకు ఉదయం 11 గంటలకు హరీశ్‌రావు రానున్నారు. మేడిగడ్డ బ్యారేజీ పియర్స్ కుంగిన, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో బుంగలు బయటపడిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది విచారణ కమిషన్‌ను నియమించిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు పలువురు అధికారులు, విశ్రాంత అధికారులను విచారించిన కమిషన్ నాటి ప్రభుత్వంలో కీలకమైన కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌లను విచారణకు హాజరు కావాలని ఇటీవల నోటీసులు జారీ చేసింది. తాజాగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కమిషన్ విచారించింది. 11న మాజీ సీఎం కేసీఆర్ హాజరు కావాల్సి ఉంది. సోమవారం హరీశ్‌రావు విచారణకు హాజరుకానున్న నేపథ్యంలో కమిషన్ కార్యాలయం ప్రాంతంలో బందోబస్తు పటిష్ఠం చేశారు.



2లో

# ఉన్నత విలువలకు చిరునామా దత్తన్న

**ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు**


**ఆయన జీవితం నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం**

**హరియాణా గవర్నర్ దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణలో వక్తలు**

**పాల్గొన్న తెలుగు రాష్ట్రాల సీఎంలు, మాజీ రాష్ట్రపతి, మాజీ ఉపరాష్ట్రపతి**

**రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రముఖుల హాజరు**

"బండారు దత్తాత్రేయ ఏ పదవిలో ఉన్నా ఉన్నత విలువలు పాటించిన గొప్ప వ్యక్తి. సామాజిక, రాజకీయ పరివర్తన దిశగా ఆయన వేసిన అడుగులు ఆదర్శప్రాయం. బహుముఖ వ్యక్తిత్వం ఉన్న దత్తన్న ప్రజాసేవే పరమావధిగా రాజకీయరంగంలో కొనసాగారు" అంటూ వక్తలు కొనియాడారు.



వేగుచుక్క

# సామాజిక సమానత్వం





వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, గడ్డం వివేక్‌తో మంత్రులుగా ప్రమాణం చేయిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో సీఎం రేవంత్

హైదరాబాద్: రాష్ట్ర మంత్రులుగా గడ్డం వివేక్ వెంకటస్వామి (చెన్నూరు), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), వాకిటి శ్రీహరి ముదిరాజ్ (మక్తల్)లు ప్రమాణ స్వీకారం చేశారు. ఊహించినట్టుగానే ఈ దఫాలో ఈ ముగ్గురికే మంత్రులుగా అవకాశం లభించింది. ఆదివారం మధ్యాహ్నం 12:13 నిమిషాలకు రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ముగ్గురు మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సరిగ్గా 9 నిమిషాల్లో ముగిసింది. జాతీయ గీతాలాపన అనంతరం తొలుత వివేక్ వెంకటస్వామి, ఆ తర్వాత అడ్లూరి లక్ష్మణ్, అనంతరం వాకిటి శ్రీహరిల చేత గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ప్రమాణం చేయించారు. దైవ సాక్షిగానే వివేక్ ఇంగ్లిష్‌లో, మిగిలిన ఇద్దరు తెలుగులో ప్రమాణం చేశారు. ఈ ముగ్గురిని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు పూలబొకేలు ఇచ్చి అభినందించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మరోమారు జాతీయగీతాలాపనతో 12:22 నిమిషాలకు ప్రమాణ కార్యక్రమం ముగిసింది. నూతన మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ జి ప్రసాద్‌కుమార్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీలతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, కొత్త మంత్రుల కుటుంబ సభ్యులు, ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డిలు, కేబినెట్ మంత్రులు గ్రూప్ ఫొటో దిగారు. రాజ్‌భవన్‌లో

**మరో మూడు బెర్తులు ఖాళీగానే...**

కొత్తగా ముగ్గురు ప్రమాణం చేయడంతో రాష్ట్ర మంత్రివర్గ సభ్యుల సంఖ్య 15కు చేరింది. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి, మరో 11 మంది కేబినెట్‌లో ఉన్నారు. వీరికి తోడు మరో ముగ్గురు కొత్తగా మంత్రులు కాగా, ఇంకా మూడు బెర్తులు ఖాళీగానే ఉండిపోయాయి. ఈ మూడు బెర్తులను కూడా

వీలున్నంత త్వరలోనే భర్తీ చేయాలనే యోచనలో అధిష్టానం ఉన్నట్టు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం రెండో దఫా కేబినెట్

విస్తరణ ఉంటుందనే చర్చ గాంధీభవన్ వర్గాల్లో జరుగుతోంది. కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సరిగ్గా సంవత్సరం ఏడు నెలల తర్వాత విస్తరణకు ముహూర్తం కుదిరింది.

# నేను కమిషన్ దగ్గరకు దోషిగా వెళ్లలేదు.. సాక్షిగా వెళ్లాను

హైదరాబాద్: తానే కాళేశ్వరం కమిషన్ ముందుకు దోషిగా వెళ్లలేదని, సాక్షిగా మాత్రమే వెళ్లానని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆ సమయంలో తాను ఆర్థిక మంత్రిగా ఉండటంతో తప్పకుండా విచారణకు హాజరుకావాలని పిలిస్తే కమిషన్ ముందుకు సాక్షిగా వెళ్లానన్నారు. బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా వర్క్ షాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈటల. ఈ సందర్భంగా మాట్లాడుతూ. .'నన్ను కమిషన్ పిలిచింది.. కమిషన్ కూడా సాక్షిగా రమ్మని పిలిచింది తప్ప దోషిగా పిలవలేదు. నేను తప్పకుండా వస్తాను. మా పార్టీ ,కమిషన్ మీద నమ్మకం ఉన్న పార్టీ అని చెప్పి వెళ్లాను. తప్పు చేసిన వారికి శిక్ష పడాలి అనే కోరుకునే పార్టీ మాది. ప్రధాని మోదీ నాయకత్వంలో ఎక్కడ వెతికినా ఒక్క స్కాం కూడా కనపడదు. కాంగ్రెస్ అంటేనే దొంగల పార్టీ. సొంత మంత్రులే జైలుకు పోయారు.కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక తప్పులు.. ఎన్నో డీవియేషన్ జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. నీకు నీతి నిజాయితీ ఉంటే కమిషన్ రిపోర్ట్ ను బయట పెట్టండి, మీకు చేతకాకపోతే సిబిఐ కి అప్పగించండి దోషులకు శిక్ష పడేలా చేస్తాము. ఇప్పుడున్న కమిషన్‌ను ఆరుసార్లు పొడిగించారు... దోషులను బయట పెట్టకపోతే నీకు శిక్ష తప్పదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు మన మీద మాటల దాడి చేస్తారు. ఈ ఆరోపణలను, దాడులను తిప్పి కొట్టే సత్తా బీజేపీ కార్యకర్తలకు ఉండాలి' అని ఈటల పేర్కొన్నారు.

# నాంపల్లిలో చేప ప్రసాదం పంపిణీ.. పోటెత్తిన జనం

హైదరాబాద్: నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ మొదలైంది. మంత్రి పొన్నం ప్రభాకర్, మధుయాష్కి, అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ ప్రారంభించారు. చేప ప్రసాదం పంపిణీకి పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. 42 క్యూ లైన్ కౌంటర్లలో చేప ప్రసాదం పంపిణీ చేస్తున్నారు.అన్ని కౌంటర్ల వద్ద ప్రత్యేక పోలీసు భద్రత మానిటరింగ్ ఏర్పాటు చేశారు. సీసీటీవీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ మానిటర్ చేస్తున్నారు. 1000 మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేశారు.టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. తన శ్రీమతి కుటుంబం ఢిల్లీ నుండి వచ్చి ఆ కాలంలోనే చేప మందు తీసుకున్నారని.. ఇది బ్రహ్మాండమైన ఔషధం అని కితాబు నిచ్చారు నేచురల్ ఔషాధాలతో కూడిన మందు అని.. ఈ ప్రసాదాన్ని ప్రోత్సహించాలన్నారు. దాదాపు 170 ఏళ్లుగా బత్తిని కుటుంబం ఈ మందు అందిస్తుందన్నారు.



# ఉన్నత విలువలకు చిరునామా దత్తన్న




హైదరాబాద్: "బండారు దత్తాత్రేయ ఏ పదవిలో ఉన్నా ఉన్నత విలువలు పాటించిన గొప్ప వ్యక్తి. సామాజిక, రాజకీయ పరివర్తన దిశగా ఆయన వేసిన అడుగులు ఆదర్శప్రాయం. బహుముఖ వ్యక్తిత్వం ఉన్న దత్తన్న ప్రజాసేవే పరమావధిగా రాజకీయరంగంలో కొనసాగారు" అంటూ వక్తలు కొనియాడారు. హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ ఆదివారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగింది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆవిష్కరించారు. పుస్తక ప్రతులను దత్తాత్రేయ అతిథులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, భూపతిరాజు శ్రీనివాసవర్మ, తెలంగాణ, ఏపీ, త్రిపుర, ఒడిశా గవర్నర్లు జిష్ణుదేవ్ వర్మ, అబ్దుల్ నజీర్, ఎన్. ఇంద్రసేనారెడ్డి, కంభంపాటి హరిబాబు, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు హాజరయ్యారు.

మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు జ్ఞాపిక అందజేస్తున్న దత్తాత్రేయ, వసంత దంపతులు. చిత్రంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఆత్మకథ పుస్తక ప్రతులతో కె.లక్ష్మణ్, జస్టిస్ ఎన్వీ రమణ, కంభంపాటి హరిబాబు, ఎన్.ఇంద్రసేనారెడ్డి, అబ్దుల్ నజీర్, దత్తాత్రేయ–వసంత దంపతులు, కుమార్తె విజయలక్ష్మి, రామ్‌నాథ్ కోవింద్, చంద్రబాబునాయుడు, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**యువ నాయకులను తీర్చిదిద్దారు**

జి.కిషన్‌రెడ్డి, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి

బండారు దత్తాత్రేయ ఎంతో మంది యువకులను గొప్ప నాయకులుగా తీర్చిదిద్దారు. నేను ఈ స్థానంలో ఉండటానికి కారణం ఆయనే. ఆయన ప్రాతినిధ్యం వహించిన సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి నేను ఎంపీగా గెలవడం గర్వంగా ఉంది. 1980లో మోటార్‌సైకిల్‌పై ఆయనతో కలిసి హైదరాబాద్ మొత్తం తిరిగే అదృష్టం నాకు కలిగింది. సేవా భారతి కార్యక్రమం ద్వారా బస్తీల్లో ఆయనతో పాటు సేవ చేసే అవకాశం దక్కింది. ఆయన రాసిన పుస్తకాన్ని రాజకీయ పార్టీల కార్యకర్తలంతా చదవాలి. రాజకీయాల్లో అందరినీ కలుపుకొనిపోయే నాయకులు రావాలి. ఈ విషయంలో దత్తాత్రేయను స్ఫూర్తిగా తీసుకోవాలి.

**ఆత్మకథకు పెట్టిన పేరు సముచితం**

– జిష్ణుదేవ్ వర్మ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్

బండారు దత్తాత్రేయ కేవలం రాజకీయాలకే పరిమితం కాలేదు. సామాజిక, రాజకీయ పరివర్తన దిశగా ఆయన వేసిన అడుగులు ఆదర్శప్రాయం. ఆయన ఆత్మకథకు పెట్టిన పేరు సముచితం. దత్తన్న రాజకీయ జీవితం స్ఫూర్తిదాయకం.

దత్తాత్రేయ అజాత శత్రువు

– అబ్దుల్ నజీర్, ఏపీ గవర్నర్

మృదు స్వభావి, అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిత్వం ఉన్న దత్తాత్రేయను అందరూ దత్తన్న అని ముద్దుగా పిలుచుకుంటారు. విరోధి లేని వ్యక్తిత్వం ఆయనది. గ్రామీణుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు మానవ సంబంధాలు పెంపొందించేలా అనేక కార్యక్రమాలు చేపట్టారు.

**తెలుగు రాష్ట్రాలు నాకు రెండో ఇల్లు లాంటివి**

– రామ్‌నాథ్ కోవింద్, మాజీ రాష్ట్రపతి

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. నేను పుట్టి పెరిగింది ఉత్తర్‌ప్రదేశ్‌లో అయినా రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండో ఇల్లులాంటివి. హైదరాబాద్‌తో పాటు కరీంనగర్, విజయవాడ, విశాఖపట్నం జిల్లాల్లో గడిపిన క్షణాలను ఎప్పటికీ మరిచిపోలేను. బండారు దత్తాత్రేయ బహుముఖ వ్యక్తిత్వం ఉన్న నాయకుడు. ప్రజా పోరాటాల్లో జైల్లో ఉన్న సమయంలోనూ ఎప్పుడూ ప్రశాంతంగా ఉండటం ఆయనకే చెల్లింది. 1994 నుంచి ఆయనతో మంచి స్నేహం ఉంది. కేంద్ర మంత్రిగా పనిచేసిన సమయంలో కనీస వేతనం, పెన్షన్, గ్రాట్యుటీ పెంపునకు కృషి చేశారు.

నేతల ప్రవర్తన ఆదర్శంగా ఉండాలి

– ఎం.వెంకయ్యనాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి

ప్రజా జీవితంలో నాయకులు ఉన్నత స్థానాలకు వెళ్లేకొద్దీ మరింతహుందాగా మెలగాలి. బండారు దత్తాత్రేయ ఈ కోవకు చెందిన నేత. ఏ పదవిలో ఉన్నా ఉన్నత విలువలు పాటించి అందరి మన్ననలు పొందారు. ఇటీవల కొందరు నాయకుల తీరు చూస్తుంటే బాధ కలుగుతోంది. బస్సుల రాకపోకలపై సూచికలు ఉన్నట్టు రాజకీయ నాయకులు ఏ పార్టీలో ఉన్నారో సూచికలు ఏర్పాటు చేయాల్సి వచ్చేలా ఉంది. ఆర్‌ఎస్‌ఎస్ నేర్పించిన విలువలతోనే నేను, దత్తాత్రేయవంటి వారం అందరి గౌరవం పొందగలిగాం.

విలువలున్న వ్యక్తిత్వం

– జస్టిస్ ఎన్.వి. రమణ, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి

అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చి.. అత్యున్నతమైన రాజ్యాంగ పదవులు అధిరోహించడానికి బండారు దత్తాత్రేయ తన జీవితంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. అత్యున్నత మానవ విలువలున్న వ్యక్తిత్వం ఆయనది. ఇందుకు సంబంధించిన నిజ జీవిత ఘటనలెన్నో ఈ పుస్తకంలో పొందుపరిచారు. మధుసూదన్‌రాజు అనే నక్సలైట్ అంత్యక్రియలకు ఆయన హాజరైన ఘట్టాన్ని ఇందులో పేర్కొన్నారు. దత్తాత్రేయ మానవీయ విలువలకు ఇచ్చే ప్రాధాన్యాన్ని ఈ సంఘటన తెలియజేస్తుంది. భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలబడుతోందంటే అది రాజ్యాంగబద్ధ పాలన వల్లే. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఏపీ మంత్రి సత్యకుమార్, ఎంపీలు కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఎమ్మెల్యే ముఠా గోపాల్, కాంగ్రెస్ నేతలు వి.హనుమంతరావు, మధుయాష్కీగౌడ్, ఎమ్మెల్సీ మల్క కొమురయ్య, సీనియర్ పాత్రికేయులు రామచంద్రమూర్తి, ఎమెస్కో అధినేత విజయ్‌కుమార్, సినీ నటి మంచులక్ష్మి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, బండారు దత్తాత్రేయ సతీమణి వసంత, వారి కుమార్తె, అలయ్‌బలయ్ నిర్వాహకురాలు విజయలక్ష్మి, కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నా స్కూల్ బీజేపీ, కాలేజీ టీడీపీ, ఉద్యోగం రాహుల్ గాంధీ దగ్గర..**

రేవంత్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి

రాజకీయంగా ఎన్నో ఒడిదొడుకులు వచ్చినా.. బండారు దత్తాత్రేయ ప్రజాసేవను మాత్రం వీడలేదని, ప్రజలతో ఏనాడూ సంబంధాలు కోల్పోలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. "బండారు దత్తాత్రేయ, పి.జనార్దన్‌రెడ్డి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారు. జంట నగరాల్లో ప్రజలకు ఏ కష్టమొచ్చినా ఈ ఇద్దరే కనిపించేవారు. గౌలిగూడ గల్లీ నుంచి హరియాణా గవర్నర్ వరకు దత్తాత్రేయది సుదీర్ఘ ప్రయాణం. నాకు ఆయనతో 40 సంవత్సరాలుగా ప్రత్యేక అనుబంధం ఉంది. వ్యక్తిగతంగా నాకు అందరు నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయి. నా స్కూల్ బీజేపీ, నా కాలేజీ టీడీపీ, ఉద్యోగం రాహుల్ గాంధీ దగ్గర. జాతీయ రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయిని ఎలా గౌరవిస్తారో రాష్ట్ర రాజకీయాల్లో దత్తాత్రేయని అంతే గౌరవిస్తారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో దత్తన్న నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమం కీలక పాత్ర పోషించింది. భిన్న అభిప్రాయాలున్నవారు ఒకే వేదికను పంచుకోవడం అలయ్‌బలయ్‌తోనే సాధ్యమైంది. కొత్త తరం నేతలు దత్తన్నను చూసి చాలా నేర్చుకోవాలి. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. రాజకీయాలకు అతీతంగా ఆయనను గౌరవిస్తూ, ప్రశ్నిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించడానికి ముందుంటా" అని సీఎం తెలిపారు.

**తెలుగు రాష్ట్రాల్లో అజాత శత్రువు**

చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

జెంటిల్‌మెన్‌కు ప్రతిరూపం దత్తాత్రేయ. తెలుగురాష్ట్రాల్లో అజాత శత్రువు. 65 ఏళ్ల పాటు ప్రజాసేవలో నిమగ్నమైన ఆయనది ఆదర్శవంతమైన రాజకీయ జీవితం. ఎమర్జెన్సీ రోజుల నుంచి దివిసీమ ఉప్పెన వరకు దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానం. 'ఒక్క రాత్రిలో ప్రకృతి విలయతాండవం

చేసి లక్షలాది మందిని తుడిచిపెట్టేసిన దృశ్యాలను చూస్తానని గానీ, అక్కడి శవాలను వెలికితీస్తూ.. బతికున్న వారికి దాహార్తిని తీరుస్తూ

వారాల పాటు సేవ చేయాల్సి వస్తుందని అంతకుముందెప్పుడూ ఊహించలేదని' ఆయన దివిసీమ తుపాను స్మృతులను ఆత్మకథలో రాసుకొచ్చారు. దత్తన్న సేవల స్థాయి చెప్పడానికి ఈ సందర్భం ఒక్కటి చాలు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాల్లో డా.మనోహర్ శిందే, మాధవ్ సదాశివరావు గోల్వాల్కర్, మోహన్ భాగవత్ వంటి నాయకులతో పనిచేసే అవకాశం దత్తాత్రేయకు దక్కింది. రాజకీయాల్లో అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వాణీ, మురళీమనోహర్ జోషి, బంగారు లక్ష్మణ్, వెంకయ్యనాయుడు, రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, నరేంద్రమోదీ వంటి అగ్రనాయకులతో పనిచేసే అవకాశమూ లభించింది.

# పేదలకు ఇందిరమ్మ ఇండ్లు.. లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు..



తెలంగాణ: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై కీలక అప్‌డేట్ వచ్చింది. లబ్ధిదారులకు నిధుల చెల్లింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు హౌసింగ్ సెక్రటరీ ప్రత్యేకంగా జారీ చేశారు. ఇందులో పంచాయతీ సెక్రటరీల నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు వారి వారి విధులను స్పష్టంగా పేర్కొన్నారు. ఇంటి నిర్మాణాల తనిఖీ, బ్యాంక్–ఆధార్ వివరాల ధ్రువీకరణ, నాలుగు దశల్లో నిధుల చెల్లింపును పర్యవేక్షించేందుకు విజిలెన్స్ ఆఫీసర్లను నియమించారు.

తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తొలి విడతలో లబ్ధిదారుల ఎంపిక పూర్తయింది. అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు ఇండ్ల నిర్మాణాలకు అవసరైన పత్రాలు అందజేస్తున్నారు. మరికొందరు లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు కూడా మొదలుపెట్టారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేందుకు సర్కార్ సిద్ధమైంది. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. లబ్ధిదారులకు నిధుల చెల్లింపులకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది. ఈ నిధుల చెల్లింపు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధప్రకాశ్ శనివారం జీవో 259ని జారీ చేశారు. ఈ జీవోలో పథకం అమలులో కీలక పాత్ర పోషించాల్సిన వివిధ స్థాయిల అధికారుల విధులు, బాధ్యతలను సవివరంగా పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలు/మున్సిపాలిటీలు/కార్పొరేషన్లలో పంచాయతీ సెక్రటరీలు, వార్డు ఆఫీసర్లు కీలకంగా వ్యవహరిస్తారు. వీరు క్షేత్ర స్థాయి తనిఖీలు చేసి ఇంటి నిర్మాణాలను పరిశీలిస్తారు. ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులను ఇంటి నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించాల్సి ఉంటుంది. లబ్ధిదారుల బ్యాంక్, ఆధార్ వివరాలను సేకరించి, వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేయటం వీరి బాధ్యత. ఇంటి నిర్మాణంలో ప్రభుత్వ మార్గదర్శకాలు పాటిస్తున్నారా? లేదా? అనే అంశాన్ని కూడా పరిశీలిస్తారు. హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, డిప్యూటీ ఇంజినీర్, అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు) ఇంటి నిర్మాణాన్ని కనీసం నాలుగు సార్లు తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఏఈలు సేకరించిన సమాచారాన్ని తనిఖీ చేసి, జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు నివేదిక పంపాలి. జిల్లా స్థాయి ప్రాజెక్ట్ డైరెక్టర్లు (పీడీలు) లబ్ధిదారులకు నాలుగు దశల సాయం (అంచెల వారీగా నిధుల విడుదల)కు సంబంధించిన సమాచారాన్ని జిల్లా కలెక్టర్‌కు, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీకి పంపాల్సి ఉంటుంది. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు విజిలెన్స్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారు, పథకం అమలులో పారదర్శకతను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు.

ఈ మార్గదర్శకాల ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా, అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో నిధులు చేరేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టమవుతోంది. లబ్ధిదారులు ఈ నిబంధనలను పాటిస్తూ ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

వేగుచుక్క



## రైతులకు శుభవార్త ఒక్కో ఎకరాకు రూ.10 వేలు... డబ్బులు విడుదల..

వికారాబాద్: జిల్లాలోని 823 మంది రైతులకు రూ.68 లక్షలకు పైగా పంట నష్టపరిహారం మంజూరైంది. గత యాసం గిలో అకాల వర్షాలతో నష్టపోయిన 688 ఎకరాలకు ఎకరానికి రూ.10,000 చొప్పున ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. వరి, మక్క, పత్తి వంటి పంటలకు నష్టం వాటిల్లింది. రైతులు ఈ సాయంతో వానాకాలం సాగుకు సిద్ధమవుతున్నారు. వ్యవసాయ అధికారులు ముందస్తు ప్రణాళిక, స్వల్పకాలిక పంటలు, వర్షపాతం గమనించి విత్తనాలు వేయాలని సూచించారు. రైతు భరోసా వంటి ఇతర సహాయాలనూ ఆశిస్తున్నారు.

గత యాసంగిలో అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వికారాబాద్ జిల్లా రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చింది. వ్యవసాయదారుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. జిల్లాలోని 823 మంది రైతులకు చెందిన 688 ఎకరాల పంట నష్టానికి గాను, ఎకరానికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.68 లక్షలకు పైగా నష్టపరిహారాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయగా.. రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పరిహారం రాబోయే వానాకాలం సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రభుత్వ స్పందన..**

గత యాసంగి సీజన్‌లో కురిసిన భారీ వర్షాలు వికారాబాద్ జిల్లాలోని వరి, మక్క, పత్తి, సోయాబీన్, పల్లీ వంటి పంటలను పూర్తిగా దెబ్బతీశాయి. విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో పాటు ఆశించిన దిగుబడి లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారు. ఈ విపత్కర పరిస్థితుల్లో, వికారాబాద్ జిల్లా రైతులు ప్రభుత్వానికి తమ గోడును మొరపెట్టుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ స్థాయిలో పంట నష్టం అంచనా వేసి.. సమగ్ర నివేదికలను ప్రభుత్వానికి సమర్పించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, రైతులను ఆదుకోవడానికి తక్షణమే నష్టపరిహారాన్ని మంజూరు చేసింది.

పరిగి, దోమ, దుద్యాల, నవాబుపేట, పూడూరు, మర్పల్లి, మోమిన్‌పేట, పెద్దేముల్, ధారూర్, తాండూరు మండలాల్లో పంటలు నష్టపోయిన రైతులకు ఈ పరిహారం అందుతుంది. దాదాపు 688 ఎకరాల్లో సాగు చేసిన వరి, జొన్న, మొక్కజొన్న,

> యాసంగిలో అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వికారాబాద్ జిల్లా రైతులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చింది. వ్యవసాయదారుల కష్టాలను గుర్తించిన ప్రభుత్వం, వారికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. జిల్లాలోని 823 మంది రైతులకు చెందిన 688 ఎకరాల పంట నష్టానికి గాను, ఎకరానికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.68 లక్షలకు పైగా నష్టపరిహారాన్ని మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయగా.. రైతుల ఖాతాల్లో నగదు జమ చేసేందుకు అధికారులు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నారు.

కూరగాయలు తదితర పంటలకు నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. ఎకరాకు రూ.10,000 చొప్పున, నష్టం జరిగిన ప్రతి ఎకరానికి న్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రైతులకు చెక్కులు తయారు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ ఆర్థిక సాయంతో వానాకాలం సాగు ప్రారంభానికి ముందే రైతులు కాస్త ఊపిరి పీల్చుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు.

జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. యాసంగిలో పంటలు నష్టపోయిన రైతులకు ఆర్థికంగా అండగా నిలవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పంట నష్టానికి పరిహారంగా చెక్కులు మంజూరు చేస్తూ, వాటిని అందించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోందని ఆయన చెప్పారు. త్వరలోనే బాధిత రైతులకు ఈ చెక్కులు అందించే ప్రక్రియ ప్రారంభమవుతుందని ఆయన అన్నారు.

**ఇక్కడ ఫ్యాక్టరీ పెడితే పంబరేగుద్ది.. రైతుబిడ్డలా మజాకా..**

ఇకపై రైతులు మరింత జాగ్రత్తగా సాగు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. యాసంగిలో వర్షాభావం, అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన నేపథ్యంలో, వచ్చే సీజన్‌లో ఇలాంటి పరిస్థితులు ఎదురవకుండా ముందస్తు ప్రణాళిక అవసరమని అధికారులు అంటున్నారు. ప్రస్తుతం వానాకాలం సాగు ప్రారంభమయ్యే ముందు రైతులు స్వల్పకాలిక రకాల పంటలపై దృష్టిసారించడం ఉత్తమమని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ఖరీఫ్ సాగును తొందరపాటు నిర్ణయాలతో ప్రారంభిస్తే, చిన్నపాటి వర్షాలు పడిన వెంటనే విత్తనాలు విత్తితే నేల తేమ త్వరగా తగ్గి మొలకలు రాకపోవచ్చని హెచ్చరిస్తున్నారు.

అందువల్ల రైతులు వారం నుంచి పది రోజుల వరకు ఆగి.. వర్షపాతాన్ని గమనించి మాత్రమే విత్తనాలు విత్తుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. త్వరలోనే ఈ విషయంపై గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ చర్యలన్నీ రైతులకు ఆర్థికంగా, సాంకేతికంగా దోహదపడేలా ఉద్దేశించినవని.. రైతులు ప్రభుత్వం ఇచ్చే సూచనలను పాటిస్తే, రాబోయే వానాకాలం సాగు ఫలప్రదంగా మారే అవకాశాలు ఉన్నాయని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# ఇంటికొక్క "ఛత్రపతి శివాజీ" తయారుకావాలి.

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పిలుపు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జూన్ 8**

: హిందూ సమాజం పైన జరుగుతున్న దాడులకు, హిందూ ఆడబిడ్డలను లవ్ జిహాద్ పేరిట జరుగుతున్నా అన్యాయాలను ప్రతిఘటించడానికి ప్రతి ఇంట్లో ఒక ఛత్రపతి శివాజీ తయారు కావాలనీ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పిలుపునిచ్చారు. హిందూ సామ్రాజ్య దినోత్సవం సందర్భంగా శివాజీ మహారాజ్ సేవ సమితి ఆధ్వర్యంలో బోర్గంలో ఏర్పాటు చేసిన శివాజీ మహారాజ్ విగ్రహాన్నీ అర్బన్ ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, ఛత్రపతి శివాజీ పట్టాభిషేక్తులైన రోజు, హిందూ సామ్రాజ్య దినోత్సవం రోజున బోర్గంలో శివాజీ విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవడం శుభపరిణామం అన్నారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుతు హిందూ ధర్మాన్ని సంరక్షిస్తూ హిందూ సమాజాన్ని చైతన్యం చేసిన హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ వీరత్వం కలిగిన యువత దేశానికి కావాలన్నారు. ఛత్రపతి శివాజీని గొప్ప వీరునిల తీర్చిదిద్దిన తల్లి జిజీయా భాయ్ నేటి



మహిళలకు ఆదర్శం అన్నారు చిన్నప్పటినుండే పిల్లలకు ఉగ్గుపాలతో వీరత్వాన్ని నేర్పించాలని అన్నారు. గోవులను తల్లిగా భావించే హిందూ సమాజం మనోభావాలను దెబ్బతీసే విదంగా గోవద జరుగుతున్నా ప్రభుత్వాలు పట్టనట్టు వ్యవహరించడం పై మండిపడ్డారు గోవదను హిందువులు అంత ఒక్కటై ఎదుర్కోవాలని విజ్ఞప్తి చేసారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హిందూ మందిరాలపై దాడులు రోజురోజుకి పెరుగుతున్నయని, ప్రభుత్వం ఓ వర్గానికి కొమ్ముకాస్తుదని మండిపడ్డారు.



రాష్ట్రంలో హిందుదేవాలయాలపైన, హిందు ఆడబిడ్డలపైన దాడులు జరిగితే సహించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివాజీ మహారాజ్ సేవా సమితి ఇందూర్ జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ముజే లక్ష్మణరావు కార్యదర్శి రవి, కోశాధికారి జగన్, ఉపాధ్యక్షులు దుర్గాప్రసాద్, రాజేశ్వర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గోపినాథ్ మృతి.. ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుంది



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంతాపం తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రి ఖర్చులను ప్రభుత్వమే భరించనుంది. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో అంత్యక్రియలు జరగనున్నాయి. అలానే ఆయన చికిత్సకు అయిన ఖర్చులను ప్రబుత్వమే భరిస్తుందని తెలిపారు.

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణించిన సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం 5.15 గంటలకు తుది శ్వాస విడిచారు. మూడురోజుల క్రితమే గోపినాథ్‌కు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ని గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే..తుదిశ్వాస విడిచారు. గోపినాథ్ మృతి పట్ల రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సంతాపం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ గోపినాథ్ పార్థివ దేహానికి నివాళులర్పించి.. కన్నీరు పెట్టుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం తెలిపారు.

ఇక గోపినాథ్ మృతి నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అధికార లాంఛనాలతో మాగంటి గోపీనాథ్ అంత్యక్రియలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అలానే ఏఐజీ ఆస్పత్రిలో మాగంటి చికిత్సకు అయిన మొత్తం ఖర్చుని ప్రభుత్వమే భరించనున్నట్లు రేవంత్ ప్రకటించారు. ఈరోజే అనగా ఆదివారం నాడే మాగంటి అంత్యక్రియలు నిర్వహించన్నారు. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో మాగంటి అంత్యక్రియలు జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

మాగంటి కుటుంబ సభ్యుల కోరిక మేరకు ఆదివారం మధ్యాహ్నం 3-4 గంటల మధ్యలో రాహుకాలం సమీపించే లోపలే.. గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అధికారిక లాంఛనాలతో మాగంటి గోపినాథ్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన రేవంత్ సర్కార్‌కి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. సమయం తక్కువగా ఉందని.. అందరూ సహకరించాలని కేటీఆర్ కోరారు.

మూడు రోజుల క్రితం అనగా జూన్ 5న గుండెపోటు రావడంతో.. వెంటనే ఆయన్ని గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. హస్పిటల్‌కి వెళ్లగానే వైద్యులు ముందుగా గోపినాథ్‌కి సీపీఆర్ చేయడంతో అప్పటికి ప్రాణాపాయం తప్పిందని తెలిపారు. కానీ ఆయన ఆరోగ్యంలో ఎలాంటి మార్పు లేకపోవడంతో.. వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అయినా లాభం లేకుండా పోయింది. పరిస్థితి విషమించడంతో ఆదివారం తెల్లవారుజామున 5.45 గంటలకు మాగంటి గోపినాథ్ మరణించారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తెలుగు దేశం పార్టీ నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. రాష్ట్రం విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరారు. 2014లో టీడీపీ, ఆ తర్వాత రెండు సార్లు బీఆర్ఎస్.. మొత్తం మూడు సార్లు.. జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.



## కంటతడి పెట్టుకున్న కేసీఆర్..

హైదరాబాద్: గంభీరమైన వ్యక్తిత్వానికి మారుపేరైన తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటతడి పెట్టుకున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అకాల మరణం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మాదాపూర్‌లోని గోపినాథ్ నివాసానికి చేరుకున్న కేసీఆర్.. ఆయన పార్థివదేహాన్ని చూసి కన్నీళ్లు ఆపుకోలేకపోయారు. భావోద్వేగంతో గోపినాథ్ కుమారుడిని దగ్గరకు తీసుకొని ఓదార్చారు.

గంభీరమైన వ్యక్తిత్వంతో కనిపించే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కంటతడి పెట్టుకున్నారు. గులాబీ పార్టీకి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, సహచర శాసన సభ్యుడు మాగంటి గోపినాథ్ అకాల మృతిపట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. మాగంటి పార్థివదేహానికి నివాళి అర్పించిన ఆయన కన్నీళ్లు పెట్టుకున్నారు. మాగంటి గోపినాథ్ మృతివార్త తెలియగానే ఎర్రవల్లి ఫాంహౌస్ నుంచి మాదాపూర్‌లోని నివాసానికి చేరుకున్న కేసీఆర్.. గోపినాథ్‌ను అలా చూసి ఏడుపు ఆపుకోలేకపోయారు. కన్నీరు పెట్టుకొని మాగంటి కుమారుడిని దగ్గరకు తీసుకొని ఓదార్చారు. కేసీఆర్ వెంట హరీష్ రావు, కేటీఆర్ సహా.. పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు ఉన్నారు.

అంతకు ముందు మాగంటి గోపీనాథ్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కేసీఆర్ సంతాపం ప్రకటించారు. మాగంటి గోపీనాథ్ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన మరణానికి చింతిస్తూ తన సంతాపాన్ని ప్రకటించారు. ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన మాగంటి గోపీనాథ్ ఎంతో సౌమ్యుడుగా ప్రజానేతగా పేరు సంపాదించారని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ హైదరాబాద్ నగర సీనియర్ రాజకీయ నాయకుడిగా మాగంటి తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారని కేసీఆర్ స్మరించుకున్నారు. తనను కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి, పార్టీ తరఫున చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మాగంటి గోపీనాథ్ మరణంతో శోకతప్తులైన కుటుంబ సభ్యులు, మిత్రులు, అభిమానులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా మాగంటి ఈనెల 5న అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను.. గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గత మూడ్రోజులు వెంటిలేటర్‌పైన్ ఆయనకు చికిత్స అందిస్తూ వచ్చారు. అయితే ఆరోగ్యం విషమించి ఆయన కన్నుమూశారు. 2014 నుంచి వరుసగా మూడుసార్లు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా విజయం సాధించిన గోపినాథ్ అకాల మరణం పట్ల నియోజకవర్గ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్, ఏపీ సీఎం చంద్రబాబు సహా.. పలువురు సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు విచారం వ్యక్తం చేశారు.

## తెలంగాణ బియ్యానికి బ్రాండింగ్.. ఓపెన్ మార్కెట్‌లో విక్రయం...



తెలంగాణ: తెలంగాణలో రాష్ట్ర అవసరాలకు మించి సన్న వడ్లు ఉత్పత్తి అవుతుండటంతో.. మిగులు ధాన్యాన్ని వినియోగించుకోవడానికి పౌరసరఫరాల సంస్థ వినూత్న ప్రణాళికతో ముందుకొచ్చింది. మిగులు ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి నాణ్యమైన బియ్యంగా 'తెలంగాణ బ్రాండ్' పేరుతో మార్కెట్లోకి విడుదల చేయాలని డిసైడ్ అయింది. ముఖ్యంగా బీపీటీ, ఆర్ఎన్ఆర్, జై శ్రీరాం వంటి అధిక డిమాండ్ ఉన్న సన్నబియ్యం రకాలను మిల్లింగ్ చేసి విక్రయించాలని డిసైడ్ అయ్యారు. ప్రస్తుతం ఈ రకం బియ్యాన్ని పౌరసరఫరాల సంస్థ ప్రత్యేకంగా నిల్వ చేసింది.

వానాకాలం, యాసంగి సీజన్లలో తెలంగాణలోని కొనుగోలు కేంద్రాలకు భారీ మొత్తంలో సన్నధాన్యం చేరింది. యాసంగి పంటతో పోలిస్తే వానాకాలం పంటలో నూకలు తక్కువగా వస్తాయి. దీంతో బియ్యం నాణ్యత మెరుగ్గా ఉంటుంది. ఈ కారణంగానే వానాకాలం వడ్లతో వచ్చిన బియ్యాన్నే 'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించనున్నట్లు పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఇది రైతులకు మంచి మద్దతు ధర లభించడానికి, అధిక దిగుబడికి ప్రోత్సాహం అందిస్తుందని అధికారులు భావిస్తున్నారు.

తెలంగాణ బ్రాండ్ బియ్యాన్ని కేవలం సూపర్‌మార్కెట్లు, కిరాణా దుకాణాల్లో మాత్రమే కాకుండా.. రాష్ట్రంలోని రేషన్ షాపుల్లోనూ విక్రయించనున్నారు. ప్రస్తుతం ఆహార భద్రత కార్డు (తెల్లకార్డు) ఉన్నవారికి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారికి త్వరలో కార్డులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ ఏపీఎల్ కార్డుదారులు తమకు అవసరమైన 'తెలంగాణ బ్రాండ్' బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా మార్కెట్ ధరతో పోలిస్తే కాస్త తక్కువకే కొనుగోలు చేసేందుకు వీలు కల్పించనున్నారు. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరలో పొందడానికి సహాయపడుతుం దని అధికారులు భావిస్తున్నారు.

'తెలంగాణ బ్రాండ్' పేరుతో విక్రయించే బియ్యానికి ధర ఎంత నిర్ణయించాలన్న విషయంపై అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారు. ప్రస్తుతం మార్కెట్లో ఉన్న వివిధ సన్నబియ్యం ధరలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. భారత ఆహార సంస్థ కి ధాన్యాన్ని విక్రయిస్తే డబ్బులు రావడానికి కనీసం ఆరు నెలల నుంచి ఏడాది వరకు సమయం పడుతుంది. కానీ తెలంగాణ బ్రాండ్‌తో బియ్యాన్ని నేరుగా విక్రయించడం ద్వారా త్వరగా ఆదాయం పొందవచ్చని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ ఈ బియ్యాన్ని విక్రయించేందుకు పౌరసరఫరాల శాఖ విస్తృత ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. ఇది తెలంగాణ బ్రాండ్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంతో పాటు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా బలం చేకూరుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

## గాంధీ ఆస్పత్రిలో డాక్టర్‌కు చూపించుకునేలోపే వ్యక్తి మృతి

హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ఆసుపత్రికి వచ్చిన ఓ వ్యక్తి డాక్టర్‌కు చూపించుకునే లోపే మృతిచెందాడు. క్యూలైన్‌లో నిల్చున్న చోటే ప్రాణాలు విడిచాడు. దీనికి తోడు గాంధీ ఆస్పత్రి కరెంటు, నీటి సరఫరా నిలిచిపోవడంతో ఎమర్జెన్సీ సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో రోగులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు.

**నిల్చున్న చోటే ప్రాణాలు విడిచి..**

వివరాల్లోకి వెళ్తే.. బన్సీలాల్‌పేట డివిజన్‌లోని చాచా నెహ్రూ నగర్‌కు చెందిన 37 ఏళ్ల ప్రైవేట్ ఉద్యోగి జంగిటి నంద కిషోర్ ముదిరాజ్.. శుక్రవారం ఉదయం ఛాతి నొప్పితో గాంధీ ఆసుపత్రికి వచ్చారు. ఓపీ టికెట్ తీసుకుని కార్డియాలజీ డాక్టర్‌ను సంప్రదించాడు. అయితే డాక్టర్.. ఈసీజీ తీయించుకుని రమ్మని సూచించారు.

ఈసీజీ రిపోర్ట్‌తో తిరిగి డాక్టర్ వద్దకు వచ్చి నంద కిషోర్ క్యూలో నిల్చున్నాడు. అయితే అకస్మాత్తుగా అక్కడే కుప్పకూలి ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుల తీరుపై బాధితుడి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తీవ్రమైన గుండె నొప్పితో ఉన్న వ్యక్తిని ముందుగా చూడకుండా.. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహించడం వల్లే తన భర్త చనిపోయాడని మృతుడి భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపారు.

ఈ దుర్ఘటనకు తోడు, గాంధీ ఆసుపత్రిలో నీటి సరఫరా నిలిచిపోవడం వల్ల రోగులు, వారితో వచ్చినవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఆస్తమా రోగులకు తీపి కబురు.. చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం..

హైదరాబాద్: నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ ప్రారంభమైంది. 170 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ సాంప్రదాయ చేప మందు పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రారంభించారు. మృగశిర కార్తి సందర్భంగా జూన్ 8, 9 తేదీల్లో బత్తిని కుటుంబ సభ్యులు చేప మందును పంపిణీ చేయనున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బత్తిని కుటుంబం చేపప్రసాదం అందజేసింది. జూన్ 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ పంపిణీ కొనసాగుతుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, బిహార్, ఉత్తర ప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాది మంది ప్రజలు ఈ ప్రసాదం కోసం తరలి వచ్చారు.

చేప ప్రసాదం కోసం వచ్చిన వారి కోసం తెలంగాణ ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. బత్తిని కుటుంబం 13 కౌంటర్ల ద్వారా ప్రసాదాన్ని పంపిణీ చేస్తుండగా.. ప్రజల కోసం 42 క్యూలైన్లు ఏర్పాటు చేశారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం ప్రత్యేక



కౌంటర్లు కేటాయించారు. టీజీఎస్ఆర్టీసీ 140 ప్రత్యేక బస్సులను సికింద్రాబాద్, కాచిగూడ, జేబీఎస్, ఎంజీబీఎస్, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వంటి కీలక ప్రాంతాల నుండి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు నడుపుతోంది. 1200 మంది పోలీసులతో బందోబస్తు, ఆరు వైద్య శిబిరాలు, రెండు 108 అంబులెన్సులు, అగ్నిమాపక యంత్రాలు సిద్ధంగా ఉంచారు.


ఇప్పటికే వేలాది మంది ప్రజలు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం క్యూలైన్‌లలో వేచి ఉన్నారు. తమ శ్వాసకోశ సమస్యల నుండి ఉపశమనం పొందాలని ఆశిస్తున్నారు.

చేప ప్రసాదం పంపిణీకి దాదాపు 170 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర ఉంది. మృగశిర కార్తె ప్రవేశంతో వాతావరణంలో మార్పులు వస్తాయని చేప ప్రసాదం తీసుకుంటే శ్వాసకోశ వ్యాధుల నుంచి ఉపశమనం లభిస్తుందని ప్రజలు బలంగా విశ్వసిస్తారు.

బత్తిని హరినాథ్ గౌడ్ కుటుంబం ఈ ప్రసాదాన్ని తయారు చేసి పంపిణీ చేస్తోం ది. ఈ ప్రసాదంలో ఒక చిన్న సజీవ చేప (కొర్రమీను పిల్ల) నోటిలో ఒక హెర్బల్ మిశ్రమాన్ని ఉంచి, దాన్ని రోగులకు మింగిస్తారు.

# నాగ చైతన్య గుర్తులను పూర్తిగా చెరిపేసిన సమంత..






మాయోసైటిస్ కారణంగా కొన్నాళ్ళపాటు సినిమాల నుంచి బ్రేక్ తీసుకున్న సమంత.. మళ్ళీ వరుస ప్రాజెక్ట్స్ తో బిజీగా మారిపోయారు. ఓవైపు సినిమాలు చేస్తూనే, మరోవైపు వెబ్ సిరీస్ లతో సత్తా చాటుతున్నారు. సొంతంగా ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేసి నిర్మాతగానూ సినిమాలు చేస్తున్నారు. ఇంకో పక్క బ్రాండ్ ప్రమోషన్స్ తోనూ ఫుల్ బిజీగా జీవితాన్ని గడుపుతున్నారు. తాజాగా సీక్రెట్ ఆల్కమిస్ట్ అనే బ్రాండ్ ప్రమోషన్స్ లో భాగంగా ఆమె తన సోషల్ మీడియాలో ఓ వీడియోని షేర్ చేసారు. 'దాచడానికి ఏమీ లేదు' అనే క్యాప్షన్ పెట్టారు. దీనిపై నెటిజన్లు పలు రకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

సమంత చేతి మీద బాణం గుర్తులాంటి పచ్చబొట్టు ఒకటి ఉంటుంది. అలానే పక్కటెముకల భాగంలో 'చై' అనే టాటూ ఉండేది. ఆమె మెడపై అనే మరో పచ్చబొట్టు ఉంటుంది. నాగ చైతన్య, సమంత తొలిసారిగా కలిసి నటించిన 'ఏమాయ చేసావే' సినిమా గుర్తుగా ఈ టాటూ వేయించుకున్నారు. ఇది తనకు ఎంతో స్పెషల్ అని సామ్ పలు సంద ర్భాల్లో చెప్పారు. అయితే తాజాగా సమంత ఇన్స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియోలో ఆమె మెడ భాగంలో ఉండాల్సిన ఆ పచ్చబొట్టు మాయమైంది. సామ్ ఆ టాటూని తొలిగించు కున్నారా? అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

ఇప్పటికే 'చై' టాటూని సమంత తొలిగించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు 'ఏమాయ చేశావె' పచ్చబొట్టు కూడా కనిపించడం లేదు. మెల్ల మెల్లగా సామ్ తన మాజీ భర్త జ్ఞాపకాలను ఒక్కటొక్కటిగా చెరిపేస్తూ వస్తున్నారని సినీ అభిమానులు భావిస్తున్నారు. అయితే టాటూని శాశ్వతంగా తొలగించకపోవచ్చని, యాడ్ షూట్ కోసం పచ్చబొట్టు కనిపించకుండా మేకప్‌తో కవర్ చేసి ఉండొచ్చని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇద్దరూ విడిపోయి వేర్వేరు దారుల్లో ప్రయాణం చేస్తున్నప్పుడు టాటూలు తొలగిస్తే తప్పేమీ లేదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

నాగచైతన్య ఇప్పటికే కొత్త జీవితాన్ని ప్రారంభించారు. హీరోయిన్ శోభిత ధూళిపాళను పెళ్లి చేసుకున్నారు. ఇక సమంత ప్రస్తుతం డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో డేటింగ్ చేస్తోందని గత కొన్నాళ్లుగా రూమర్స్ చక్కర్లు కొడుతున్నాయి. ఇద్దరూ కలిసి కనిపిస్తుండటం, సామ్ ప్రొడ్యూస్ చేసిన 'శుభం' సినిమాకి రాజ్ అన్ని పనులు దగ్గరుండి చూసుకోవడం, ఎప్పటికప్పుడు కలిసి దిగిన ఫొటోల్ని నెట్టింట షేర్ చేస్తుండటం, కలిసి దేవాలయాలకు వెళ్తుండటం ఈ పుకార్లకు మరింత బలాన్ని చేకూర్చింది. అన్నట్టూ సమంత ప్రెజెంట్ రాజ్ %డ% డీకే డైరెక్షన్ లో 'రక్త బ్రహ్మండ్' అనే వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారు.

# మహేశ్‌బాబు మూవీలో తమిళ స్టార్ హీరో?





తొలిసారి రాజమౌళి- మహేశ్ కాంబినేషన్‌లో వస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలున్నాయి.సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కలిసి చేస్తున్న ప్రాజెక్ట్ 'SSMB29'. ఈ చిత్రం మహేశ్‌బాబు 29వ చిత్రం కాగా రాజమౌళి దర్శకత్వంలో ఆయన తొలిసారి నటించడం విశేషం. ఇప్పటికే పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సంబంధించి తాజా షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఈ మూవీలో మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్, గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి క్యాస్టింగ్ విషయంలో అనేక రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఇందులో తమిళ స్టార్ హీరో చియాన్ విక్రమ్ నటిస్తున్నట్లు ఇటీవల వార్తలొచ్చాయి. రాజమౌళి చెప్పిన లైన్‌కు ఫిదా అయిపోయిన విక్రమ్ వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశాడని.. త్వరలోనే యూనిట్‌తో జతకలవనున్నాడని ప్రచారం జరిగింది. అయితే దీనిపై ఇరువైపుల నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు.

తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో ఇంట్రెస్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. ఫారెస్ట్ అడ్వెంచర్ జోనర్‌లో రూపొందుతున్న ఈ సినిమాలో సీనియర్ హీరో మాధవన్ కీలక పాత్రలో నటించనున్నాడట. దీనిపై అగ్రిమెంట్ పూర్తయిందని, త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. దీనిపై మేకర్స్ నుంచి అఫిషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషలతో పాటు పలు అంతర్జాతీయ భాషల్లోనూ డబ్బింగ్ చేసి రిలీజ్ చేయాలని రాజమౌళి ఆలోచిస్తున్నారట. ఇప్పటికే 'ఆర్ఆర్ఆర్'తో అంతర్జాతీయ ఖ్యాతి పొందిన రాజమౌళి తాజా చిత్రాన్ని అంతకుమించి అంతర్జాతీయంగా ప్రమోట్ చేసేందుకు ప్లాన్ వేస్తున్నారట. దీనికోసం పలు అంతర్జాతీయ స్టుడియోలతో చర్చలు జరుపుతున్నారట. భారతీయ సినీ పరిశ్రమలో ఇప్పటివరకు రానటువంటి సరికొత్త కథతో తెరకెక్కనున్న ఈ చిత్రం ఓ మైలురాయిగా నిలిచిపోనుందట.

ఈ చిత్రాన్ని మొదట రెండు భాగాలుగా విడుదల చేయాలని భావించిన రాజమౌళి, ఇప్పుడు ఒకేభాగంగా రిలీజ్ చేయాలని అనుకుంటున్నారట. అయితే నిడివి మాత్రం 3.30 గంటలు వచ్చే అవకాశముందట. ఇది భారతీయ సినిమాల్లో అరుదైన మరియు సాహసోపేతమైన ప్రయత్నంగా చెప్పొచ్చని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# 35-శాతం షూటింగ్ కంప్లీట్!



పాన్ ఇండియా హిట్‌గా నిలిచిన 'కల్కి 2898 ఏ.డి'కి సీక్వెల్‌గా తెరకెక్కుతున్న 'కల్కి 2'పై కీలక అప్డేట్ వచ్చింది. ప్రాజెక్ట్‌పై అనేక ఊహాగానాలు వెలువడుతున్న నేపథ్యంలో నిర్మాతలు స్వప్న దత్, ప్రియాంక దత్ క్లారిటీ ఇచ్చారు. ఈ మూవీ ఇప్పటికే 35 శాతం వరకు షూటింగ్ పూర్తి చేసుకున్నట్టు తెలిపారు. ప్రభాస్ ప్రస్తుతం 'ద రాజా సాబ్', 'ఫౌజీ' చిత్రాల్లో బిజీగా ఉండగా, ఆ తర్వాత 'స్పిరిట్' పూర్తి చేసి 'కల్కి 2'కి పూర్తిగా సమయం కేటాయించనున్నాడు.

ప్రభాస్, నాగ్ అశ్విన్ కాంబినేషన్లో వచ్చిన 'కల్కి 2898 ఏడీ' ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. రూ.600 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ మూవీ సుమారు రూ.1200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. వెండితెరపై సరికొత్త లోకాన్ని ఆవిష్కరించిన ఈ చిత్రానికి సీక్వెల్ ఎప్పుడొస్తుందా అని ప్రభాస్ ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు. అన్ని సక్రమంగా జరిగితే ఇప్పటికే సీక్వెల్ షూటింగ్ మొదలుకా వాల్సి ఉంది. అయితే ప్రభాస్ బిజీ షెడ్యూల్ కారణంగా షూటింగ్ ఆలస్యం అవుతో ంది. దీంతో డైరెక్టర్ నాగ్ అశ్విన్ ప్రస్తుతానికి ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేసి మరో దానిపై ఫోకస్ పెట్టినట్లు వార్తలొచ్చినా అది నిజం కాదని తెలుస్తోంది. నాగ్ అశ్విన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... 'కల్కి 2' షూటింగ్ ఈ ఏడాది డిసెంబర్‌లో ప్రారంభమయ్యే అవకాశముందన్నారు. తొలి పార్ట్ కంటే సీక్వెల్‌లో ప్రభాస్ పాత్రకు మరింత ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆయన రోల్ కర్ణుడి చుట్టూ నడుస్తుందని వెల్లడించారు.

ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజా సాబ్', 'ఫౌజీ' చిత్రాలతో బిజీగా ఉన్నారు. వీటి తర్వాత త్వరలో 'స్పిరిట్' యూనిట్‌తో కలవనున్నారు. 'స్పిరిట్' కోసం బల్క్ డేట్స్ ఇచ్చిన ప్రభాస్ దాని తర్వాతే 'కల్కి 2'కి డేట్స్ ఇస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈలోగా అమితాబ్ బచ్చన్, దీపికా పదుకొణె, కమల్ హాసన్ వంటి స్టార్ల షెడ్యూల్‌ని సమన్వయం చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ నుంచి దీపికా పదుకొణే తప్పుకుంటున్నట్ల వార్తలు రాగా దీన్ని మేకర్స్ ఖండించారు. ఈ మూవీ ఇంకా ప్రీ ప్రొడక్షన్ దశలోనే ఉందని... దీపిక పాత్రపై ఎలాంటి మార్పులు లేవని స్పష్టం చేశారు. అయితే ఈ ప్రాజెక్టు ఎప్పుడు మొదలవుతుంది, సినిమాలో ఎవరెవరు తప్పకుంటున్నారు.. ఎవరెవరు ఉంటారు? అన్నదానిపై ప్యాన్స్ కన్ఫ్యూజ్ అవుతున్నారు.

ఈ క్రమంలోనే 'కల్కి 2' మూవీపై ఓ సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ ప్రాజెక్ట్ పనులన్నీ దగ్గరుండి చూసుకుంటోన్న స్వప్న దత్, ప్రియాంక దత్ తాజాగా దీనిపై కీలక విషయాలు వెల్లడించారు. 'కల్కి 2898 ఏడీ'తో పాటే సీక్వెల్‌కి సంబంధించి 35 శాతం వరకు షూటింగ్ అయిపోయిం ది. దీపికా పదుకొణె విషయంలో వస్తున్న వార్తలు కూడా ఫేకే. ఆమె ఈ చిత్రంలో నటిస్తోంది' అని క్లారిటీ ఇచ్చారు.



# 'ఏం బ్రదర్ అంటూ బిల్డప్'..

తెలుగు సినీ పరిశ్రమకి ఎన్టీఆర్, ఏఎన్నార్ రెండు కళ్లు అంటారు. ఒకే జనరేజన్లో ఇద్దరూ ఉన్నత స్థానానికి చేరుకుని ప్రేక్షకుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించిన మహానటులు వీరు. వృత్తి పరంగా ఎంత పోటీ ఉన్నా వీరిద్దరి మధ్య అనుబంధం, స్నేహం, సహకారం సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిచాయి. ఇద్దరి కుటుంబాల మధ్య కూడా మంచి సాన్నిహిత్యం ఉండేది. అయితే ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చి ముఖ్యమంత్రి అయ్యాక ఇద్దరి మధ్య కొన్ని విభేదాలొచ్చాయి. ఇద్దరూ కొన్నాళ్లపాటు మాట్లాడుకో లేదు. ఎన్టీఆర్‌తో గొడవల గురించి ఓ సందర్భంలో అక్కినేని నాగేశ్వరరావు పూసగుచ్చినట్లు చెప్పుకొచ్చారు.

'ఎన్టీఆర్‌రాజకీయాల్లోకి వెళ్లిన తర్వాత రామారావు చాలా మారిపోయాడు. గతంలో నేనెప్పుడో అన్న మాటలను కొందరు ఎన్టీఆర్ సీఎం అయ్యాక ఆయనకి తప్పుగా ఎక్కించారు. దీంతో నాపై కోపం పెట్టుకున్నాడు. ఓసారి



రవీంద్ర భారతిలో మాట్లాడుతూ.. బ్రదర్ ఏం మాట్లాడినా నాకు క్యాసెట్ రూపంలో రావాలి అన్నాడు. ముఖ్యమంత్రిగా తన అధికారం చూపించడానికి అలా అన్నాడనిపించింది. అసలు ఎన్టీఆర్ కంటే నాకే పొలిటికల్ లీడర్లతో సంబంధాలు ఎక్కువగా ఉండేది. ఆయన కంటే ముందే ఎంతోమంది సీఎంలతో సాన్నిహిత్యం ఉన్నవాడిని. రాజకీయాల్లోకి రమ్మని చాలామంది కోరినా నేను వద్దనుకున్న వాడిని. అలాంటిది నాకు ఎన్టీఆర్ ఓ లెక్కా. నేను సంపాదించినదంతా ఖర్చు చేసి నేను హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టుడియో కడితే ఎన్టీఆర్ సీఎం అయ్యాక దాని జోలికి వచ్చాడు. సినిమా రంగం అభివృద్ధి కోసం నేను దాన్ని కడితే అదే ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఆయన దానికి అడ్డుపడ్డాడు. దీంతో నాకు కోపం వచ్చి రామారావుతో మాట్లాడటం మానేశారు. ఓ వైపు నా స్టుడియోపై కక్షగట్టిన ఎన్టీఆర్.. నేను ఎక్కడైనా కనిపిస్తే మాత్రం 'ఏం బ్రదర్ ఎలా ఉన్నారు.. మరదలు గారు ఎలా ఉన్నారు.. నాగార్జున ఎలా ఉన్నాడు' అంటూ అడిగేవాడు. ముఖ్యమంత్రి కదా ఆ దర్జా చూపించేవాడు. ఎన్టీఆర్ రెండోసారి సీఎం అయ్యాక ఇండస్ట్రీ తరపున ఆయన ప్రమాణ స్వీకారానికి వెళ్దామని పెద్దలు నన్ను అడితిగే ఎహె పో అనేశా. మీరు ఎందుకు రాలేదని ఎన్టీఆర్ అడిగితే ఏం చెప్పాలని ఇండస్ట్రీ వాళ్లు అంటే.. నేను రానన్నానని చెప్పండి, ఎన్టీఆర్‌పై కోపంగా ఉన్నానని చెప్పండి అని సమాధానం ఇచ్చాను. ఆ తర్వాత కొద్దిరోజులకి ఎన్టీఆర్ నన్ను ఇంటికి భోజనానికి పిలిచారు. అప్పటికే ఆయన లక్ష్మీపార్వతిని రెండో పెళ్లి చేసుకున్నారు. నేను వెళ్లాక.. ఇన్నాళ్లు ఇద్దరి మధ్య ఏదో జరిగింది. స్నేహితుల్లా ఉందామని అనుకుని కలిసిపోయాం. ఆ తర్వాత ఎన్టీఆర్ పదవి దిగిపోయి చెన్నారెడ్డి సీఎం అయ్యారు. అదే సమయంలో నేను కోర్టులో కేసు గెలిచి అన్నపూర్ణ స్టుడియోని నా సొంతం చేసుకున్నాను. ఒకవేళ అప్పుడు ఎన్టీఆర్ సీఎంగా ఉంటే సుప్రీంకోర్టు వరకు వెళ్లేవాడు' అని చెప్పుకొచ్చారు అక్కినేని నాగేశ్వరరావు.

# చిరంజీవి ఎదుగుదలకి నేనే కారణం..



ఇండస్ట్రీలో లెజెండ్ అనే పదాన్ని చాలా తక్కువ మందికి మాత్రమే వాడుతుంటారు. ఆ రంగంలో వాళ్లు చేసిన కృషి, దక్కించుకున్న అభిమానమే అందుకు కొలమానంగా చూస్తారు. ఎక్కడో పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నుంచి మద్రాస్ వెళ్లి అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన వ్యక్తి ఏకంగా 151 చిత్రాలకు దర్శకత్వం వహించడమే కాకుండా గిన్నిస్ బుక్‌లోకి కూడా ఎక్కారు ఆయనే దాసరి నారాయణరావు. దీంతో పాటు 60 చిత్రాలకు పైగా కథ, స్క్రీన్‌ప్లే అందించిన ఆయన 50 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించారు. అంతేకాదు నటుడిగానూ తనదైన ముద్ర వేశారు. ఇలాంటి ఆల్‌రౌండర్లు ఇండస్ట్రీలో చాలా అరుదుగా ఉంటారు. దాసరి నారాయణరావు తన టాలెంట్‌తో తెలుగు సినీ ఇండస్ట్రీని ఏలడం ఒకెత్తు అయితే మెగాస్టార్ చిరంజీవితో ఆయనకు తలెత్తిన వివాదం ఎంతో చర్చకు దారితీసింది. ఈ విషయం గురించి ఓ ఇంటర్వ్యూలో దాసరి నారాయణరావు వెల్లడించారు.

'చిరంజీవి హీరోగా, వ్యక్తిగతంగా నాకు చాలా ఇష్టం. ఇండస్ట్రీలో ఆయన ఎదుగుదలకు నేనెంతో సాయం చేశా. నా ప్రాంతం వాడు.. పైగా నాకు బంధువు అవుతాడు. మా మేనల్లుడిని ఆయన పిన్నమ్మకి ఇచ్చి పెళ్లి చేశాం. అలాంటిది చిరంజీవిని నేనెందుకు టార్గెట్ చేస్తా. చిరంజీవి, నేను ఎప్పుడూ నేరుగా మాటా మాటా అనుకోవడం గానీ.. దూషించుకోవడం గానీ చేసుకోలేదు. ఆయన ఎదుగుదలకి నేను చేసి సాయం ఆయనకీ, ఆయన కుటుంబానికి బాగా తెలుసు. చిరంజీవి కొడుకు రామ్‌చరణ్ సినిమా ఈవెంట్‌కి వెళ్లాను, పవన్ కళ్యాణ్ సినిమాకి కూడా చీఫ్ గెస్ట్‌గా వెళ్లాను. ఆ కుటుంబంతో నాకు అనుబంధమే గానీ.. విభేదాలు లేవు.

ల'కల్కి 2'పై అదిరిపోయే అప్‌డేట్... 35 శాతం షూటింగ్ కంప్లీట్!

అయితే చిరంజీవిని నేను పొలిటికల్‌గా విమర్శించిన మాట వాస్తవం. ఎందుకంటే ఆయన ప్రజారాజ్యం అని సొంత పార్టీ పెట్టుకోగా... నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. రాజకీయంగా మేమిద్దరం ప్రత్యర్థులమే. సభల్లో ఆయన కాంగ్రెస్ పార్టీని విమర్శించినప్పుడు... కాంగ్రెస్ వాదిగా నేను ఆయన్ని విమర్శించడం కామన్. అంతకుమించి మా మధ్య ఎలాంటి గొడవలు లేవు. కానీ 'మేస్త్రి' సినిమా విషయంలో మాత్రం నన్ను వాళ్లు టార్గెట్ చేశారు. అందులోని డైలాగులు చిరంజీవిని ఉద్దేశించే రాశామని నన్ను విమర్శించారు. అదొక సినిమా... అందులో ఏవో డైలాగులు ఉంటే చిరంజీవిని ఉద్దేశించే రాశానని అనుకోవడం వాళ్ల తప్పు. ఆ సమయంలో మాత్రం వాళ్లపై బాగా కోపం వచ్చింది. చిరంజీవి సినిమా హండ్రెడ్ డేస్ ఫంక్షన్‌కి వెళ్లి తెలుగు సినీ ఇండస్ట్రీలో నంబర్‌వన్ హీరో లేరని.. ఒకటి నుంచి పది వరకు చిరంజీవే అని నేను చెప్పడంతో మిగతా హీరోలు చాలా హర్ట్ అయ్యారు. చిరంజీవి కోసం అంత సాహసం చేసిన నేను అతన్ని తక్కువ చేసేందుకు ప్రయత్నిస్తాను' అని క్లారిటీ ఇచ్చారు దాసరి నారాయణరావు.

# ఇది అస్సలు ఊహించలేదుగా



ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్, తమిళ స్టార్ విజయ్ సేతుపతి కలిసి ఓ పాన్-ఇండియా ప్రాజెక్ట్ చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించి ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో సీనియర్ బ్యూటీ టబు, కన్నడ నటుడు విజయ్ దునియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హీరోయిన్‌గా రాధికా ఆప్టేని తీసుకోనున్నట్లు వార్తలొచ్చినా దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేదు. అలాగే మలయాళ బ్యూటీ నివేదా థామస్ పేరు కూడా బాగానే వినిపిస్తోంది. మహతి స్వర సాగర్ మ్యూజిక్ అందిస్తోన్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల చేయనున్నారు. పూరీ జగన్నాథ్, ఛార్మి కౌర్ సంయుక్తంగా పూరీ కనెక్ట్స్ బ్యానర్‌పై దీన్ని నిర్మిస్తున్నారు.

వరుస ప్లాపులతో టాలీవుడ్‌లో తన ప్రాభవాన్ని కోల్పోయిన పూరీ జగన్నాథ్ తాజా చిత్రంలో తన సత్తా నిరూపించుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. కొద్దిరోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా టైటిల్ విషయంలో 'బెగ్గర్' పేరు బాగా వినిపిస్తోంది. ఈ పేరు విన్నవాళ్లంతా ఇదేం పేరని నిట్టూర్చినా పూరీ జగన్నాథ్ గురించి తెలిసిన వాళ్లు మాత్రం పెద్దగా ఆశ్చర్యపోలేదు. ఇడియట్, పోకిరి లాంటి టైటిల్స్ విషయంలోనే ఆయన ట్రోలింగ్‌కు గురైనా ఆ చిత్రాలు బ్లాక్‌బస్టర్‌గా నిలవడంతో 'బెగ్గర్' టైటిల్ కూడా ఆయనకు లక్ తెస్తుందని నమ్మారు. అయితే తాజాగా వినిపిస్తోన్న ప్రచారం ప్రకారం ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్ కాకుండా 'భవతీ భిక్షాందేహి' అనే పేరు పరిశీలిస్తున్నారట. అయితే ఈ సినిమా పేరుకు తగ్గట్టుగానే బిచ్చగాడి స్టోరీలా ఉంటుందా.. లేక వేరే ఏదైనా వెరైటీగా ప్లాన్ చేశారా? అన్నది తెలియాల్సి ఉంది.

పూరీ జగన్నాథ్ తన సినిమాల్లో హీరో క్యారెక్టర్‌ని ఎంత భిన్నంగా క్రియేట్ చేస్తాడో తెలిసిందే. ఈ చిత్రాన్ని కూడా తనదైన శైలిలో ఓ సరికొత్త కథాంశంతో పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతాడని తెలుస్తోంది. విజయ్ సేతుపతి ఇమేజ్‌కి తగినట్లుగా ఆయన రోల్‌ని పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశాడట. ఈ ప్రాజెక్టును ఓకే చేసినప్పుడు విజయ్ సేతుపతిపై తమిళ ఆడియన్స్ చాలా ట్రోల్ చేశారు. పూరీ జగన్నాథ్ లాంటి డిజాస్టర్ డైరెక్టర్‌తో సినిమా ఎందుకు తీస్తున్నావని నిలదీశారు. అయితే తనకు జయాపజయాలతో సంబంధం లేదని, కథ నచ్చడంతోనే చేస్తున్నానని విజయ్ సేతుపతి క్లారిటీ ఇచ్చాడు.